జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 06 | ఆగస్టు | 2025 | పేజీలు: 11

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది



ఎస్సీ, ఎస్టీ కేసులపై నిర్లక్ష్యం అన్న ఆరోపణ నిరాధారమైనది

జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి

9



### పేద ప్రజలకు రేషన్ కార్డు ఇస్తామంటే

# అడ్డుకుంటారా?

గత ప్రభుత్వం పేద ప్రజలకు ఒక రేషన్ కార్డు ఐనా ఇచ్చారా

- జిల్లాలో 70 శాతం మంది ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- జిల్లాలో పెద్ద ఎత్తున కంపెనీలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తున్నాం
- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక కుట్రలు
- అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**మహేశ్వరం, ఆగస్టు 05, (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డు ఇస్తామంటే అడ్డుకుంటారా అని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు ఒక రేషన్ కార్డు అయినా ఇచ్చారని మంత్రి ప్రశ్నించారు. పేదలఅభ్యున్నతె లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ. 1,200 విలువైన ఉచిత బియ్యాన్ని ..మిగతా 2లో

### ఇదేమి రాజ్యం? ఇదేనా

# పరిపాలన?

## ప్రోటోకాల్‌కి తూట్లు పొడిచిన రేవంత్ సర్కార్

- రసాభాషగా మారిన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం
- గొడవకు దిగిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు
- రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ టిఆర్ఎస్ నాయకులు
- సబితా ఇంద్రారెడ్డి గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ నాయకులు
- ప్రోటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన సబితమ్మ
- పరిస్థితి చేయి దాటి పోవడంతో బీఆర్ఎస్ నాయకులను బయటకు లాగేసిన పోలీసులు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం,ఆగస్టు 05, (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మల్లాపూర్ అమరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం రసాభాషగా జరిగింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం పేరుతో నిర్వహించిన ఈ సభలో, మంత్రి ..మిగతా 2లో





### పాఠశాలలలో మరమ్మతు పనులు

# నాణ్యవంతంగా ఉండాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్



**దౌల్తాబాద్ ఆగస్ట్, 05(ప్రజాజ్యోతి):** విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ గ్రామాలలో లలో గల ప్రభుత్వ పాఠశాలు ..మిగతా 2లో

## పాఠశాలలలో మరమ్మతు పనులు నాణ్యవంతంగా ఉండాలి



మొదటి పేజీ తరువాయి...
బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టూ బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, తహసీల్దార్ గాయత్రి,పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రేషన్ కార్డు ఇస్తామంటే

# అడ్డుకుంటారా?

మొదటి పేజీ తరువాయి...
అందిస్తుందనిరాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఎఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం పాలన సాగుతోందని, అందులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు జారీ చేయాలనే లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు రూ.61 కోట్ల 15 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో

పెద్ద ఎత్తున రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డుల జారీతో సగటున 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మా ప్రభుత్వం కృష్ణా నీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేసిందని,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి నీటిని







తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రేషన్ కార్డులు అందించడం నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారిని కూడా త్వరలో గుర్తించి కార్డులు ఇస్తామని, వడ్డీ లేని రుణాల పథకంతో మహిళలకు కోట్ల రూపాయలు కేటాయించి, వారికి వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించి ఇందిర మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మహేశ్వరం, బాలాపూర్ మండలాల వారికి మంత్రి రేషన్ కార్డులు పంపిణీ చేసి, లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా

ఇంద్రారెడ్డి,చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, యాదయ్య, కందుకూరు ఆర్డిఓ రాజేశ్వర్ రెడ్డి, మహేశ్వరం కందుకూరు బాలాపూర్ ఎమ్మార్వోలు, మున్సిపాలిటీల కమిషనర్లు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,దేపా భాస్కర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# ఇదేమి రాజ్యం? ఇదేనా పరిపాలన?

మొదటి పేజీ తరువాయి...
దుద్దిల్ల శ్రీధర్ బాబు సాక్షిగా, ప్రోటోకాల్ పక్కనపెట్టి, అధికార హోదా ఉన్న కమీషనర్లు వెనక కూర్చోబెట్టబడి, అధికార హోదా లేని వ్యక్తులు ముందువరసల్లో కూర్చునే పరిస్థితి నెలకొందని ఇదేనా పాలనా పద్ధతి? ఇదేనా ప్రజాస్వామ్యం? అని మంత్రిని ప్రశ్నించారు.అధికార బలాన్ని, ప్రభుత్వ వేదికలను రాజకీయ వేదికలుగా మలచి నియమ నిబంధనలు తుడిచిపెట్టేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ప్రజల నిధులతో జరిగే కార్యక్రమాల్లో కూడా పార్టీ పంచాయతీలకు ఆస్కారం కల్పించడం అంటే ప్రజల ఆకాంక్షల పట్ల అవమానమే కాదు, శాసన ప్రమాణాల పట్ల చులకనదృష్టి.అని అన్నారు.ఇది నిజంగా “రేషన్ కార్డుల పంపిణీ”నా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గెలుపు సభనా? అని మంత్రిని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.రాష్ట్ర ప్రజలే దీనికి సమాధానం చెప్పే రోజు దగ్గరలో ఉందన్నది స్పష్టమవుతోందన్నారు. మొదట వర్గాల నాయకులు ఘర్షణకు దిగారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు సబితా ఇంద్రారెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.



ఒకానొక పరిస్థితుల్లో ఇరువురు ఆవేశానికి అదుపుతప్పుతోందన్నా పరిస్థితుల పోలీసుల జోక్యం చేసుకొని టిఆర్ఎస్ నాయకులను బయటకు తోసేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కొనసాగించారు. బయటకు వెళ్ళిన సబితా ఇంద్రారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు.గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. దాదాపు రెండు గంటల పాటు పరిస్థితి ఉద్రిక్తత గా మారింది.



# వర్షమే అదునుగా భావించి
# చైన్ స్నాచింగ్

### పక్కా స్కెచ్ తోనే దొంగతనం.

### రెండున్నర తులాల బంగారు గొలుసు అపహరణ...

**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికంఠ కాలనీలో గల లక్ష్మినర్సింహా కిరాణం యజమాని నాగలక్ష్మి మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసును గుర్తు తెలియదు దొంగ బలవంతంగా లాకెళ్ళిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.సోమవారం సాయంత్రం జోరుగా పడుతున్న వర్షాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న ఆ చైన్ స్నాచర్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాదితురాలు స్థానికులు తెలిపారు.కాగా ఆ దొంగ కిరాణా దుకాణానికి వచ్చి ఓ తంసప్ అడిగి తాగుతున్నట్లు నటించి ఆమే చిల్లర ఇచ్చేలోపు తన మెడలోని మంగళసూత్రం తెంపుకొని పారిపోవడానికి ప్రయత్నించే సమయంలో ఈ హఠాత్పరి





ణామానికి తేరుకున్న ఆమె అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆ దొంగ కిరాణా షాపు షటర్ ను బలంగా కిందకి దించేసి పరారయ్యాడని బాధితురాలు తెలిపింది.దొంగ హెల్మెట్,రేన్ కోర్టు ధరించి ఉన్నాడని పల్సర్ బైక్ పై పారిపోయినట్లు స్థానికులు గుర్తించారు.బాదితురాలి ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.వీలైనంత త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.కాగా గత 5రోజుల క్రితం అక్కడే నిలిపి ఉంచిన ఓ కారుకు చెందిన వెనుక భాగానా ఉండే కెమెరాలను దొంగలు దొంగిలించడం చర్చనీయాంశం అయింది కాలనీలో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో కాలనీ వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో కాలనీలలో పోలీసులు పెట్రోలింగ్ పెంచి దొంగతనాలు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ఘట్ కేసర్, ఆగస్ట్ 5.(ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ ఉమ్మడి మండలం పోచారం మున్సిపల్ పరిధిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో నూతన కమిటీ భవన నిర్మాణానికి మాజీ ఎంపీపీ బిజెపి నాయకుడు సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలో రోడ్డుకు సంబంధించిన స్థలం కబ్జాకు గురైందని స్థానిక బిజెపి నాయకులతో సమాచారం తెలుసుకున్న సుదర్శన్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని స్థానికులతో మాట్లాడారు. కబ్జా స్థలంపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించి అదే స్థలంలో కాలనీ కమ్యూనిటీ భవనం నిర్మించాలని తీర్మానించుకున్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఘట్ కే సర్ మండలం బిజెపి నాయకులు బాలు యాదవ్, జగదీష్ గౌడ్ వెంకట్, మరియు కాలని అధ్యక్షురాలు మంగ స్థానిక కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు,

# బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి మల్లికార్జున కాలనీలోని బ్రహ్మకుమారిస్ సమాజ్ కేంద్రంలో రక్షా బంధన్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఓం శాంతి బ్రహ్మకుమారిస్ ఆర్గనైజేషన్ సోదరిమణుల ఆహ్వానం మేరకు119డివిజన్ బిజెపి నాయకులు ఎనుగు తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్నింటికంటే ఆధ్యాత్మిక జ్ఞానం గొప్పదని మానవ





జీవితంలో మానసిక ఒత్తిడితో ఉరుకుల పరుగుల జీవితంలో జీవిస్తున్నారని,ఆధ్యాత్మిక చింతన ప్రశాంతమైన జీవితం గడపడానికి దైవ చింతన అవసరమని ఆయన పేర్కొన్నారు.ప్రతిరోజు ఎంతో కొంత సమయం కేటాయించి ధ్యానం,యోగ పుస్తక పఠనం ద్వారా మనిషి తన జీవితాన్ని సరైన మార్గంలో దైనందిక జీవితాన్ని గడుపుతు జీవిత పరమార్థం తెలుసుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలని తెలిపారు.వారిఆహ్వానం మేరకు ప్రతీరోజు బ్రహ్మకుమారి కేంద్రానికి వెళ్లే విధంగా ప్రయత్ని స్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందెల శ్రీరాములు యాదవ్ నివాసానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ





**మహేశ్వరం, ఆగస్టు 05,(ప్రజా జ్యోతి)** ఇటీవల హర్యానా గవర్నర్ గా పదవీ విరమణ పొందిన బండారు దత్తాత్రేయ మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్ర నగర్,ఆగష్టు 05 (ప్రజా జ్యోతి)** ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజక వర్గం మైలార్దేవుపల్లి డివిజన్ ఎన్టీఆర్ నగర్,శీలం కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.వర్షాల దృశ్యం నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు తెలుపడ





ంతో సిసి రోడ్డు పనులకు నూతన ఎస్టిమేషన్ లు వేసి వీలైనంత త్వరగా పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించడం జరుగుతుందన్నారు .అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ సరైన పద్ధతిలో మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,సూపర్ వైజర్ లోక్ నాథ్,బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ,శ్రీరాములు, మన్మోహన్ రెడ్డి,శీలం లక్ష్మయ్య,మధుసూదన్ రెడ్డి,అంజయ్య,రాజు,శీలం విజయ్,శ్రీకాంత్ రెడ్డి,శివయ్య ప్రశాంత్,మహేందర్,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

**సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

**కర్రోళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో చేరికలు**

**పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా కలిసి పని చేయాలి**







**మహేశ్వరం, ఆగస్టు 05,(ప్రజా జ్యోతి)** పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా కలిసి పని చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో మొత్తం 40 మంది నాయకులు కార్యకర్తలు,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమవుతోందని కిందిస్థాయిలో పార్టీ కార్యకలాపాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయని ప్రజల పక్షాన నిలబడి, అభివృద్ధికి నడుంకట్టాలంటే సబితమ్మ నేతృత్వం అవసరం అని వ్యాఖ్యానించారు. పార్టీలో చేరిన వారు షేక్ చోటే మియా, షేక్ ఆజాం, షేక్ అనీఫ్, షేక్ షానావాస్, షేక్ సలీం, షేక్ సయ్యద్, షేక్ సిరాజ్, ఫహాగ్, లడ్డు, చింటూ, పింటూ, మహేష్, శ్రీకాంత్, రవి, బన్నీ, ఖలీం భాయ్, కాట్లావత్ శివ, ఖాజ, అక్బర్, కబీర్, ఆసిఫ్, ఇర్ఫాన్, కుమార్, శివ, ఆకాష్, ఫరీద్, షమీర్, ఆమేర్, ఇస్మాయిల్, ఆదిరాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ యాప్ ద్వారా ఐకెపి సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించిన ఎంఈఓ



**బషీరాబాద్ ఆగస్టు05 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం విద్యావనరుల కేంద్రము నందు మంగళవారం రోజు "ఉల్లాస్ యాప్"ద్వారా ఐకేపీ సిబ్బందికి గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి ఆన్లైన్లో యాప్ ద్వారా ఏవి ధంగా నమోదు చేయాలో అవగాహన సదస్సు నిర్వహించిన మండలవిద్యాధికారి డిరాములు. ఈ కార్యక్రమంలో మండల ఎంఐ ఎస్ కమల్ ప్రసాద్, సిఆర్పిఎస్ దత్తాత్రేయ ,రాములు, ఐకేపీ మండల సమాఖ్య సభ్యులు పాల్గొనడం జరిగినది.

## కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ

# కుట్రలను సాగనీయం

**కాళేశ్వరంతో తెలంగాణను పచ్చని మాగాని చేసిన ఘనత కేసీఆర్**

**రేవంత్ పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదు**

**తెలంగాణను అభివృద్ధి చేసిందే కేసీఆర్**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పై కక్ష్యసాధింపు చర్యలకు కాంగ్రెస్ సర్కార్ దిగిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ను బద్నాం చేయాలని, అందు లో భాగంగానే కాళేశ్వరం పేరిట రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. అభివృద్ధి చేయలేక, ప్రాజెక్ట్ లు కట్టలేక కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరంపై కమిషన్ రిపోర్ట్ అని చేస్తున్న కుట్రలను సాగనియమన్నారు. కేసీఆర్ తెలంగాణ కోసం అహర్నిషలు పని చేసిన గోప్పవ్యక్తిగా కొనియాడారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్న కాలం నుంచి దేశంలో అత్యధికంగా వరి దిగుబడి వచ్చేస్థాయికి తీసుకువెళ్లినందుకా కేసీఆర్ ను బద్నాం చేసేదని ప్రశ్నించారు.

రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చి, అన్నదాతకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన ఘనత నాటి భారాస సర్కార్ దని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ సరిగా చేయలేదని, రైతు బంధు ఎగ్గొట్టారని, అవన్నీ ప్రజలు నిలదీస్తారని తెలిసి, ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రవీందర్ యాదవ్ వెల్లడించారు. కేసీఆర్ పై చేస్తున్న కుట్రలు మానుకోకపోతే.. కాంగ్రెస్ పార్టీని ప్రజలే గద్దె దించుతారని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో బంపర్ మెజార్టీలతో భారాస విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరం

**డి ఎం హెచ్ వో డాక్టర్ వెంకటేశ్వరరావు**

**శివరాంపల్లి లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**






**రాజేంద్రనగర్, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరం- రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వర ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో తల్లిపాల వారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత రెండు రోజులు వచ్చు పాలు ముర్రిపాలు బిడ్డకు జీవితాంతం రక్షణ కలగజేస్తే రక్ష కణాలు ఉంటాయి అన్నారు. ఇది బిడ్డకు మొదటి టీకా తో సమానం అని, తల్లిపాలను మించిన ఆహారం మరొకటి ఉండదన్నారు. బిడ్డకు తల్లిపాలు ఆహారం మాత్రమే కాదు మంచి ఔషధం అని, వివిధ రకాల వ్యాధుల నుండి కాపాడగలు గుతుందన్నారు. రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా బిడ్డ ఎదగడానికి దోహదం పడుతుందన్నారు. అందుకే కనీసం ఆరు నెలల పాటు తప్పకుండా తల్లి పాలు పట్టించాలన్నారు. సహజ సిద్ధమైన తల్లిపాలలో యాంటీబాడీలు విటమిన్లను నాణ్యమైన ప్రోటీన్లు ఒమేగా త్రీ వంటి బిడ్డ మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడే తల్లి పాలు పట్టే విధానం గురించి గర్భవతులకు తెలియజేయాలని ఏఎన్ఎం లకు, ఆశల వర్కర్లకు సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాదు తల్లికి కూడా మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డిపిహెచ్ఎన్ఓ మన్మధమ్మ, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నిధుల దుర్వినియోగం



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ పాన్ బజార్ లోని పురాతన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయనిస్థానికులు ఆరోపిస్తున్నారు. నగరం నడిబొడ్డున ఉన్న రాణిగంజ్ పాన్ బజార్ లో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం దాదాపు నాలుగు లక్షలు కిరాయిలు రావలసి ఉండగా 97 వేల కిరాయిలు మాత్రమే వస్తున్నాయని, దీని వెనుక ఆలయ అధికారులు, ధర్మకర్తలు కుమ్ముకయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం పాన్ బజార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ బొల్లు శ్రీనివాస్ (వాసు), మాజీ ధర్మకర్తలు పండుగ శ్రీనివాస్, భక్తులు మనోజ్ ఉపాధ్యాయ, అనిష్ వర్మ, వినయ్ తదితరులు మాట్లాడుతూ.... ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించినూతన ధర్మకర్తల మండలిని ఫిబ్రవరి 19 ఏర్పాటు చేయగా, ఆరు నెలలు కావస్తున్న కమిటీ ఒక్కసారి కూడా సమావేశం కాకపోవడం విడ్డూరంగా ఉందని ఇలా అయితే వారు ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని అంటున్నారు. కాగా మరో 10 రోజుల్లో ఆలయంలో నిర్వహించనున్న అతిపెద్ద పండగ (ఉత్సవం) శ్రీ కృష్ణ జన్మాష్టమి రానున్న నేపథ్యంలో ఇప్పటివరకు కమిటీ సమావేశం గాని ఆలయ అధికారులు ఏర్పాటు చేయకపోవడం గాని విడ్డూరంగా ఉందని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జన్మాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు, ధర్మకర్తల మండలితో సమావేశం నిర్వహించమని ఆలయ కార్యనిర్వహణాధికారిని అడిగితే స్థానికులతో సమావేశం వద్దని అంటున్నారని ఆలయం స్థానికుల సహకారం లేనిదే అభివృద్ధి చెందిందా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఆలయం ముఖద్వారం ముందు ఉన్న మ్యాన్ హోల్ ధ్వంసమై ఐదు సంవత్సరాలు అయిపోయినప్పటికీ దానిని బాగు చేయించడానికి ఆలయంలో నిధులు లేవంటున్నారని, మరి ఆలయ నిధులు ఎక్కడ పోతున్నాయని వారు ప్రశ్నిస్తున్నారు

# రాజేంద్రనగర్‌లోని ఇంద్ర గాంధీ హౌసింగ్ సొసైటీలో అద్భుతం

**రోడ్ల మరమ్మతు కొరకు పార్కులో మట్టి తవ్వకాలలో బయటపడ్డ ఆంజనేయస్వామి విగ్రహం**

**విగ్రహాన్ని బయటకు తీసి పార్కులో ప్రతిష్టించి పూజలు చేసిన స్థానికులు**

**విగ్రహాన్ని పార్కులో పెట్టొద్దంటూ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల బెదిరింపులు**



**రాజేంద్రనగర్, ఆగష్టు 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ కాలనీలో రోడ్ల మరమ్మత్తు కొరకు స్థానికులు పార్కులో మట్టిని తవ్వుతుండగా మంగళవారం ఉదయం ఒక్కసారిగా ఆంజనేయస్వామి విగ్రహం బయట పడింది. దీనితో పెద్ద ఎత్తున స్థానికులు అక్కడ చేరుకొని విగ్రహాన్ని బయటకు తీసి పార్కులో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. హనుమంతుని దర్శనం చేసుకునేందుకు వందలాదిగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజలు పూజలు నిర్వహించారు. దీంతో ఇటీవల నూతనంగా ఎవరికి తెలియకుండా ఇంద్ర గాంధీ హౌసింగ్ సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడింది, అసోసియేషన్ నాయకులు మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని పార్కులో ప్రతిష్టించవద్దని, వేరే ప్రాంతానికి తరలించాలని కాలనీవాసులను, యువకులను బెదిరింపులకు దిగారు. దీంతో హిందూ సంఘాలు, బిజెపి, విశ్వహిందూ పరిషత్ తరలివచ్చి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఇక్కడి నుంచి తరలిస్తే సహించేది లేదన్నారు. పార్కులోనే ప్రతిష్టించి గుడి నిర్మాణం చేపడతామన్నారు. ఎవరైనా అడ్డుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు.



## యువత ఉద్యోగంతో పాటు వ్యాపారం కూడా రాణించాలి

**యువతను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు గాదె శివ చౌదరి**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ లో సోదరుడు మోరంపూడి చెన్నారావు నూతన వ్యాపారం మొబైల్ క్యాంటీన్ టీ పాయింట్ ను కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు నమ్మకం అనేది ముఖ్యమని, నమ్మకం, విలువలతో కూడిన ఏ ఆలోచన, ఏ వ్యాపారమైన ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ రోజుల్లో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని మనిషి మనుగడకు ఉద్యోగం ఒకటే సరిపోదని, వ్యాపారం కూడా తప్పనిసరి, మనిషి 24 గంటల్లో ఎక్కువ భాగం కష్టపడటానికి ఇష్టపడాలని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఎంఎంఎస్ ఈ ముద్ర లోన్స్, అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోతున్న రాజీవ్ యువ వికాసం వంటి వంటి పథకాలు యువతను స్వయం ఉపాధి వైపు నడిపిస్తున్నాయని యువ నాయకుడు వ్యాపారం వైపు దృష్టి సారించిన శివ చౌదరి యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెక్కళ్లపు అన్వేష్, మోరంపూడి నరేష్, బలుసు సతీష్ , సుధీర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అవగాహనపై గిరిజన విద్యార్థులకు శిక్షణ శిభిరాలు




**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** గిరిజన బాలబాలికల్లోశారీరక మానసిక సామాజిక అవగాహన పెంపొందించడానికి, అదే విదంగా సమానత్వ దృక్పథాన్ని నేర్పించడానికి హర్ వాయిస్ వాయిస్ ఫర్ బాయ్స్ పేరిట గిరి జన విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాలు బోయినపల్లి బాపూజీనగర్ లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరాలలో వాయిస్ ఫోర్,ఐటిడిఏ సంస్థల సహకారంతో గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు సుశిక్షితులైన వ్యక్తిత్వ నిపుణు లతో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్ర మానికి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి సర్వేశ్వర రెడ్డి,హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్ కోటాజి లు ఈ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు10రోజుల పాటు ఈ ప్రత్యేక శిక్షణ శిబిరాలలో గిరిజన బాలికలకు ఉన్న హక్కులపై అవగాహన,లైంగిక హింస నివారణ లాంటి అంశాలపై,అదేవిదంగా బాలురకు లింగ సమా నత్వ గౌరవం,బాధ్యత,మహిళల పట్ల సానుభూతి ఆత్మ నియంత్రణ,నాయకత్వ లక్షణాలపై నిపుణులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ శిక్షణ వలన విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం,మానవీయ విలువలు,సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.

వాయిస్ ఫోర్ సంస్థ దేశ వ్యాప్తంగా 3లక్షల మంది విద్యార్థులకు అవగా హన కల్పించిన అనుభవంతో గిరిజన విద్యార్థు లకు జీవిత నైపుణ్యం,ఆత్మబలం,నాయకత్వ లక్షణాలను పెంపొంధించే ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ సునీత ,ప్రధానోపాధ్యాయులు బాణోతు లాలు,ఆముక్త మాల్యద వార్డెన్లు నీలిమ,రెబెకా ఎల్లమ్మ,సమన్వ యకర్త,కోఆర్డినేటర్,భాను సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత




**పరిగి, ఆగష్టు 05 (ప్రజాజ్యోతి) :** తల్లి పాల వారోత్సవా లలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలో ని మల్లేమేనిగూడ లో మంగ ళవారం డిడబ్ల్యూఓ కృష్ణవేణి తల్లులకు గర్భవతులకు బాలింతలకు తల్లిపాల ప్రాము ఖ్యత నవజాతి శిశు సంరక్షణ గురించి తల్లులకు తెలియ జేశారు. అదేవిధంగా పుట్టిన మొదటి అరగంట లోపు ముర్రుపాలు ఇవ్వడంతో రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలను అందజేస్తాయని తెలిపారు. సూపర్వైజర్ నిర్మల తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగన్వాడి టీచర్ వెంకటమ్మ ఆశాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కంపెనీల్లో స్థానికులకె ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం ఇచ్చిన**

**మహేశ్వరం కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్**



**మహేశ్వరం,ఆగస్టు 05,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న వివిధ కంపెనీల్లో స్థానికులకె ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహేశ్వరం కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ కార్పొరేట్ సంస్థలను ఏర్పాటు చేస్తున్నందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గ ప్రజలకు ఇది సంతోషకరమైన విషయం అని కంపెనీలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న కార్పొరేట్ సంస్థల్లోఅర్హులైన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగులు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని తమతో మనవి చేసుకుంటున్నామని నగరానికి దగ్గరగా ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక చిన్న చిన్న పనుల పై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. ఏర్పాటు అవుతున్న ఆయా కంపెనీలో ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తే వారి జీవన విధానాలు మెరుగుపడతాయని నియోజకవర్గ యువతపై దయ ఉంచి ఉద్యోగులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## వ్యాపారం వృద్ధి చెందాలంటే వినియోగదారులకు నచ్చేలా సేవలు అందించాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (ప్రజా జ్యోతి) :**వినియోగదారులు నచ్చేలా సేవలందిస్తే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీమదుర్గ భవన్ మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకున 11 శాఖ ను మంగళవారం బ్యాంక్ చైర్మన్ జెట్టి గోపీచంద్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్%�డ% ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో ప్రారంభించబడింది. రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువు లోపల బ్యాంకు సేవలను అందించాలని సూచించారు. బ్యాంకు శాఖోప శాఖలుగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ కే తులసి ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ ఇన్ చక్రవర్తి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను సన్మానించిన మీర్పేట్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి

**తులసి ముకేశ్**





**మహేశ్వరం, ఆగస్టు 05,(ప్రజా జ్యోతి)** మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు అందేలా శ్రీరాములు యాదవ్ నివాసం నాదర్గుల్ తేనీటి విందు కి వచ్చిన సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినా మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్ ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా మున్సిపల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# వరద ముంపు బాధితులకు ఆహార పదార్థాలు, వస్తువులతో పునరావాసం



**పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నిన్న కురిసిన భారీ వర్షానికి పలు నాలా పరివాహక ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివి జన్ అమృత్ నగర్ తండా, దీన్ దయాల్ నగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయి స్థానికులు రోడ్డున పడ్డారు. ప్రధాన ంగా నివాసాల్లో ఆహార పదార్థాలు ఇతర వస్తువులు పనికిరాకుండా పోవడంతో నిన్న రాత్రి వాళ్ళు ఆహారం తినే పరిస్థితి లేకుండా పోయిం దని, కట్టుబట్టలతో రోడ్డును పడిన బస్తీ వాసులు కంటిమీద కునుకు లేకుండా అప్పటికి తాత్కాలి కంగా హౌసింగ్ బోర్డు 15 ఫేస్ దగ్గరలో గల ఇందిరమ్మ గృహాల్లో తలదాచుకున్నారు. మంగళ వారం ఉదయం వరద ముంపు బాధితులకు మున్సిపల్ అధికారులు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ ఫంక్షన్ హాల్ లో పునరావాసం ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో వరద ముంపు ప్రాంతా లను పరిశీలించిన బండి రమేష్ మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈమేరకు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని ఫంక్షన్ హాల్ లో బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

బాధితులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, పరిస్థితులు కుదుటపడే వరకు ప్రభుత్వమే అండగా ఉంటుం దని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీనియర్ నాయ కుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, స్థానిక నాయకులు బాకీ, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**మండల ఎన్నికల ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్**

**రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంజయ్య**

**మండల బిజెపి అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**యాచారం, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో అన్ని అభివృద్ధి పనులు కేంద్రం మంజూరు చేసిన నిధులతోనే కొనసాగుతున్నాయని రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ అన్నారు. బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండో రోజు నందివనపర్తిలో మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఇంటింటికి బిజెపి, ఇంటింటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటాకరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్, అంజయ్య యాదవ్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీదే అన్నారు. గ్రామాలు మరింత సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సర్పంచులను ఎంపీటీసీలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వినర్ మేకల యాదగిరి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు తదితరులు ఉన్నారు.

## నోరులేని మూగజీవాలకు ఉత్తమమైన వైద్య సేవ అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 05(ప్రజా జ్యోతి):** నోరు లేని మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్ అన్నారు. మంగళవారము వికారాబాద్ జిల్లా లో పశు సంవర్ధక శాఖ, పశు వైద్య శాలను, పశువుల దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలం ఉన్నందున నోరు లేని మూగ జీవాలకు డాక్టర్స్ ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పశువులకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆదేశించారు. పశువులకు సంబంధించిన రిజిస్టర్లను చూసి ప్రతి రోజు ఎన్ని పశువులు ఆసుపత్రికి వస్తాయి , సిబ్బంది అందరు అందుబాటులో ఉంటున్నారా, డాక్టర్లు, సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి రోజు ఆసుపత్రి కి తీసుకువచ్చే పశువులకు సరి అయిన వైద్యం అందించాలని , ఆసుపత్రపరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి , సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానని, జనాన్ని నమ్మించి గుంట నక్కలా వేలకోట్లు దోచుకున్న కేసీఆర్

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (ప్రజా జ్యోతి) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవకతవకలు జరిగాయని, నాటి ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయాల వల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగమైందని జస్టిస్ ఘోష్ కమిషన్ నిగ్గు తేలిచిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ నిర్మాణం కేవలం కేసీఆర్ నిర్ణయమే. ముఖ్య మంత్రి , ఉప ముఖ్య మంత్రి చాల స్పష్టం గా సుదీర్ఘమైన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రజలు అందరికి చాల స్పష్టంగా చెప్పారని తెలిపారు. కాళేశ్వరరావు కేవలం అవినీతి ప్రాజెక్ట్ కేసిఆర్ కుటుంబం కేవలం దోచుకుంది, దాచుకుందని మాత్రమే అనుకున్నాం. కానీ నిన్న ఆ సమావేశంలో జస్టిస్ ఘోష్ నివేదిక చూసాక, ఈ కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రజా ధనాన్నిదుర్వినియోగం చేసిన విధానం ప్రజా జవాబుదారిగా ఉండాల్సిన ముఖ్య మంత్రి, ఒక ట్రస్టీ గా ఉండాల్సిన ముఖ్య మంత్రి తన ఒంటెద్దు పోకడలతో నియంతృత్వ విధానాలతో నిర్లక్ష్య ధోరణితో ఎన్ని అవలక్షణాలు ఉన్నాయో అన్ని రాత్రి పూట డైనింగ్ టేబుల్ మీద కూర్చొని వారు తీసుకున్న నిర్ణయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన గత పాలకుడు కేసిఆర్ అని స్పష్టం అయిం దని, ఈ కూలి పోయిన కాళేశ్వర్ రావు ప్రాజెక్ట్ కు పూర్తిగా బాధ్యత తీసుకోవాల్సిందే కేసీఆర్ రేపు అసెంబ్లీ కి వచ్చి బహిరంగంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రూ. 38,500 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, అంచనా వ్యయాన్నిఏకంగా రూ. లక్ష10 వేల 248 కోట్లకు పెంచారని, కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో తీసుకు న్న రూ. 87,449.15 కోట్ల రుణాలు రాష్టానికి గుదిబండగా మారాయన్నారు. తెలంగాణ కు కాప లా కుక్కలా ఉంటా అని జనాన్ని నమ్మించి గుంట నక్కలా వేలకోట్లు దోచుకోవడం.. అక్రమ సంపా దన కోసం కాళేశ్వరం కట్టడం తో లక్షల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం.. ప్రజలను పాలించమని అధికారం ఇస్తే 10 ఏళ్లు మందే సుకోని ఫాం హౌస్ లో పడుకుని తాను తెలం గాణ ను బంగారు తెలంగాణ చేశానని ప్రచారం చేసుకోవడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. మీది అసమర్థ పాలన అనే మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని మీకు బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉండడం వల్లే పదేండ్లలో మీరు ఎన్ని కుంభకోణాలు చేసినా.. మీవైపు సీబీఐ, ఈడీ కన్నెత్తి చూడలేదని, రాష్ట్రానికి కేంద్రం పైసా ఇవ్వవ కపోయినా మీరు మూతులు ముడుసుకొని కూసున్నరని, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి మిగులు రాష్ట్ర ఖజానాకు తెగులు పట్టించిన్రు అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కవిత బీసీ ధర్నాపెద్ద జోక్ పదేండ్లు ఆమెకు బీసీలు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం, బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. అమలు పోరాటంలో అందరూ కలిసి రావాలి బీసీ రిజర్వేషన్ల కోసం రాజకీయాల కతీత ంగా పోరాడుదాం ముస్లింలను సాకుగా చూపి బీసీ బిల్లుని బీజేపీ అడ్డుకుంటోంది అన్నారు. కేంద్రం పై ఒత్తిడి పెంచేందుకు, కనువిప్పు కలిగేలా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నాం అన్నారు.

## చనిపోయిన సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, అగస్ట్ 05 (ప్రజా జ్యోతి) :** గచ్చిబౌలి ఏరియా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ గ, గరుడ ఏజెన్సీ లో పనిచేసే సెక్యూరిటీ రాజు పనిచేసే సమయంలో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నీ అడ్డుకోవడం తో వారు అతనిపై తలపై రాడుతో దాడి చేసి చంపేశారు. గరుడ ఏజెన్సీ యాజమాన్యాన్ని రాజు కుటుంబ సభ్యుల నష్టపరిహారం కోరగా, గరుడ ఏజెన్సీ యాజమాన్యం దానిని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్మికుల ద్వారా ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిగా గరుడ ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్ రాజు కుటుంబానికి తగిన సాయం చేయాలని నిర్లక్ష్యం వహించద్దని యజమా న్యానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకుడు రవి విజ్ఞప్తి మేరకు రాజుకి యజమాన్యం తరపున నష్టపరిహారం (7,50,000) ఏడు లక్షల యాభై వేలు రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసుతో మానవత దృక్పథంతో మా కుటుంబానికి సహాయం చేసినందుకు రవికి వాళ్ళ బృందానికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## టెలిఫోన్ కాలనీలో ఘనంగా తొట్టెల ఊరేగింపు కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లా పూర్ మెట్టు మండలం పరిధిలోని మునగనూరు గ్రామం టెలిఫోన్ కాలనీలో కాలనీవాసులు బోనాల ఉత్సవాలను ఘన ంగా నిర్వహించారు. బోనాల అనంతరం నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వేముల అమరేందర్ రెడ్డి, సంగీత మోహన్, హాజరయ్యారు. ఈ సందర్భంగా టెలిఫోన్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్. కె.సౌజన్య భారతి మాట్లాడుతూ... బోనాల పం డగ కార్యక్రమాలను సహకరించిన పున్న చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు గుర్రం గాంధీ, ఉదావత్ రవి కుమార్ నాయక్ ,జె వెంకటేశ్వర్లు,రవి చంద్ర,మాజీ ట్రెసరేర్ రాహుల్ సూర్యావంశీ, కమిటీ జనరల్ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ట్రెజరర్ నాగార్జున చౌదరి, వైస్ప్రెసిడెంట్ శ్రీపాద శివ కృష్ణవేణి, మదన చారి, కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువత కేతం హరికృష్ణ ,ఉదయ్, సునీల్, మనీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**డీఈవో సుశీందర్ రావు**

**పెద్ద షాపూర్,సాతంరాయ్,పెద్ద తుప్పర ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో సుశీంధర్ రావు**







**రాజేంద్రనగర్, ఆగష్టు 05 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని రంగారెడ్డి జిల్లా డీఈవో సిశీందర్ రావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సాతంరాయ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, పెద్ద షాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీందర్రావు తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విషయాలను ఆయా సబ్జెక్టుల వారిగా తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో కూడా విద్యార్థుల భోజన సదుపాయాలను పరిశీలించారు,సాతంరాయ్ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పెద్ద షాపూర్ ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న బోధన విధానాన్ని విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కూర్చొని పరిశీలించారు. అనంతరం పెద్ద తుప్పర పాఠశాలను సందర్శించి డీఎస్సీఎఫ్ ఆఫీస్ లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, గత ఏడాది కంటే వచ్చే ఏడాది పరీక్షలలో ఉత్తీర్ణత శాతం మరింత పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్,రిమాండ్,

**వివరాలు వెల్లడించిన ధారూర్ ఎస్ఐ ఎస్, రాఘవేందర్,**



**ధారూర్ ఆగస్ట్ 05(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రాంపూర్ తండా గ్రామంలో గత శుక్రవారం సభావత్ మోహన్ కోడిని చంపిన విషయంలో అదే గ్రామానికి చెందిన సభావత్ శంకర్ తో గొడవ జరిగి,వారి మధ్య మాట మాట పెరిగి ఒకరినొకరు కొట్టుకున్నారు.అదే సమయంలో శంకర్,మోహన్ ను గొడ్డలితో కొట్టగా,సభావత్ లక్ష్మీబాయి ఊదురు గొట్టంతో చేతి పైన కొట్టగా చేతి మీద కందుడు గాయం అయింది,సభావత్ శంకర్ కొడుకు అయిన రాజేష్ వచి రోకలి తో మోహన్ తలపైన కొట్టగా తీవ్ర రక్త గాయాలు అవ్వడంతో మోహన్ భార్య పార్వతి బాయ్ పిర్యాదు మేరకు ధారూర్ ఎస్ఐ ఎస్, రాఘవేందర్ కేసు నమోదు చేసి విచారణ చేశారు.అనంతరం మంగళవారం నాడు సభవత్ రాజేష్,సభవత్ శంకర్ మరియు సభవత్ లక్ష్మీబాయి లను రిమాండ్ కి తరలించినట్లుగా ధారూర్ ఎస్ఐ ఎస్, రాఘవేందర్ తెలిపారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో టెంకాయల వేలం పాట



**కుల్కచర్ల మండలం ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చిన్న జాతర శ్రావణమాసం చివరి వారంలో నిర్వహించే జాతరను పురస్కరించుకొని జరిగిన టెంకాయ వేలంపాటలో బండవెల్కిచెర్ల చెందిన రా కొండ బిచ్చయ్య 210000,రూపాయలకు దక్కించుకోవడం జరిగింది ఈ వేలం కాలపరిమితి ఆగస్టు 16 నుండి 25 వరకు ఉంటుందని చైర్మన్ ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఈవో బాల నర్సయ్య పర్యవేక్షణాధికారి ఈవో శాంత కుమార్ పూజారి పాండు శర్మ దశరథం గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# ఉద్యమ కెరటం రాగాల ఆనంద్

**సామాజిక ఉద్యమాలలో చురుకైన భూమిక**

**మహా ఎంఆర్పిఎస్ యువ నాయకుడిగా**

**దళిత-బహుజన హక్కుల సాధనలో అవిరల కృషి**

**నమ్మిన సిద్ధాంతంకై పోరుమార్గం**

**కమిట్మెంట్ లీడర్ గా పేరొందిన రాగాల**

**ఆయన సేవలు గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ**

**డా.బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక**

**హర్షం వ్యక్తం చేసిన దళిత నాయకులు-అభినందించిన ఆత్మీయులు**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 5(ప్రజా జ్యోతి)**దళిత-బహుజన హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటం చేస్తున్న యువ నేత, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఎంతటి కష్టాన్ని అయినా భరిస్తూ పనిచేసే కమిట్మెంట్ నాయకుడు ఆయన. ఓ వైపు జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా మన్ననలు అందుకుటూ తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ తన జాతి హక్కుల సాధనకై సుధీర్ఘ కాలంగా పోరు బాటలో పయనిస్తున్నాడు యువనేత రాగాల ఆనంద్ కుమార్. మహా ఏంఆర్పిఎస్ నాయకుడిగా:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం అల్లూరి సీతా రామరాజు నగర్ లో రాగాల శ్రీరాములు -పుష్పవతి దంపతులకు జన్మించిన ఆనంద్ కుమార్ చిన్నతనం నుండే అన్యాయాన్ని ఎదిరించే నైజం గలవాడు .బోలా శంకరుడిలా మనసులో ఏది దాచుకోకుండా మాట్లాడే ఆయన ఎదుటి మనిషి ఎంతటి స్థాయిలో వున్నా ముక్కు సూటిగా మాట్లాడి అన్యాయాన్ని ప్రశ్నించే ధీరత్వం గల యువ నేత ఆనంద్. చిన్న నాటి నుండి సామజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన దళిత-బహుజన ఆత్మ గౌరవ ఉద్యమల పట్ల ఆకర్శితుడయ్యాడు.క్రమానుగతంగా ఉద్యమ నాయకుడు ముత్యపాగ నర్సింగ్ నాయకత్వంలో మాదిగ హక్కుల సాధనకై స్థాపించిన మహా ఏంఆర్పిఎస్ లో రాగాల సుధీర్గకాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. సంఘం మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టి తమ ఉద్యమ ఎజెండా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక భూమిక పోహిస్తున్నాడు.

డాక్టర్.బాబు జగ్జివన్ రామ్ అవార్డుకు ఎంపిక:మహా ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రస్థానం లో యువ నాయకుడిగా, మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాగాల ఆనంద్ కుమార్ ఉద్యమ ప్రస్థానాన్ని, దళిత-బహుజన చైతన్యంలో ఆయన శ్రమను, త్యాగాన్ని గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ సూచికంగా బాబు డాక్టర్ :బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక చేసారు. మంగళవారం బహుజన సాహిత్య అకాడమీ కేంద్ర కార్యాలయంలో సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాదక్రిష్ణ చేతుల మీదుగా ఆనంద్ కు అవార్డును అందజేశారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సామజిక ఉద్యమాలలో ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేస్తూ యువతరానికి స్పూర్తిగా నిలుస్తున్న రాగాల ఆనంద్ కు అవార్డు రావడం పట్ల మహా ఎంఆర్పిఎస్ నాయకులు, కార్య కర్తలు,దళిత సంఘాల నాయకులు,ఆయన శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది

**జీవన్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుసందర్శించిన**

**మండల విద్యాధికారి దూసరాములు**



**బషీరాబాద్ ఆగస్టు 05 ప్రజాజ్యోతి** విద్యుత్ తోనే భవిష్యత్తు బాగుంటుందని మండల విద్యాధికారి దూసరాంలో అన్నారు బషీరాబాద్ మండలం జీవన్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, బర్కల ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజు మండల విద్యాధికారి దూసరాములు సందర్శించడం జరిగింది. జీవన్గి జిల్లా పరిషత్ పాఠశాల,ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వండుతున్నారా లేదని వంటగదికి వెళ్లి భోజనాన్ని పరిశీలించడం జరిగింది, ఆఫీస్ రూమ్ లో వెళ్లి పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను, క్లాస్ రూమ్ లో వెళ్లి విద్యార్థుల దగ్గర నోట్ బుక్స్ పరిశీలించారు బోధన గురించి విద్యార్థులనుఅడిగి తెలుసుకోవడం జరిగింది.ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు కృషి పట్టుదలతో క్రమశిక్షణతో పదవతరగతి విజయాలు సాధించి భవిష్యత్తులో ఏం చదవాలని లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని పాఠశాల, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, హై స్కూల్ ఉపాధ్యాయులు, పిఎస్ ఉపాధ్యాయులు, బర్కల హెచ్ఎం టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో సాగులో అధిక ఉత్పాదకత

**కూరగాయల సాగులో రైతులకు పొలంబడి**

**టెలివిజన్ ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమం**



**యాచారం, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** రైతులు వ్యవసాయ శాఖ సూచించిన సలహాలు పాటించడంతో కూరగాయల ఉత్పాదనలో ఆశించిన మెరుగైన ఉత్పాదకతను పొందవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సంయుక్త సౌజన్యంతో మంగళవారం చౌదర్పల్లిలో రైతు వేదిక వద్ద కూరగాయలు సాగు చేసే రైతులకు పొలంబడి నిర్వహించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పర్యవేక్షణలో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కూరగాయల సాగుపై తీసుకోవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై టెలివిజన్ కార్యక్రమాల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. లింగాకర్షక బుట్టల ఉపయోగం, సస్య సంరక్షణలో ప్రాముఖ్యత, పురుగుల వివిధ దశల గురించి వివరించారు. సస్యరక్షణ చర్యలపై శిక్షణ పొందడం ద్వారా రైతులు మరింత అవగాహన పెంచుకోవచ్చు అన్నారు. సేంద్రియ ఎరువులను వాడడం ద్వారా నేల మరింత సారవంతం అవుతుందన్నారు. సూచించిన మోతాదులో ఎరువుల్ని వాడాలన్నారు. సస్యరక్షణ మెలకువలు పాటించడం వల్ల పురుగులను, తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చున్నారు. కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్ శంకర్, ఎంఏఓ రవినాథ్, హొన్నప్పగౌడ్, రాధ ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది

### ఎస్సీ ఎస్టీ కేసులపై నిర్లక్ష్యం అన్న ఆరోపణ నిరాధారమైనది

### జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 05(ప్రజా జ్యోతి):**వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంపై చర్చిం చేందుకు కలవడానికి వచ్చినప్పుడు, వారిని కార్యాలయం నుండి వెళ్లిపో వాలని దురుసుగా మాట్లాడారని ప్రచారమవు తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఈ ఆరోపణలను ఖండిస్తూ, ఇలా జరగలేదని జిల్లా ఎస్పీ స్పష్టంగా తెలిపారు.వాస్తవానికి, ఎస్సీ,ఎస్టీ కేసుల పట్ల వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తూ, చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుం ్న్నారు. ఈ కేసుల పట్ల నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవే కాకుండా, ప్రజలను అపోహకు గురిచేసేలా ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్పందించి, సంబంధిత అధికారులకు తగు చర్యల గురించి ఆదేశించడం జరిగిందని వివరించారు. వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవం ఇవ్వడం, వారి సమస్యలు శ్రద్ధగా వినడం పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ప్రథమ కర్తవ్యం అన్నారు. భాదితులు ఎవరైనా సరే పోలీస్ అధికారులకు నేరుగా సంప్రదించవచ్చని మీడియా సంస్థలు,

ప్రజలు అసత్యమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులపై నమ్మకంతో భాదితులు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని జిల్లా ఎస్పీ వివరణ ఇచ్చారు.

# ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి.

### భార్యాభర్తల మధ్య గొడవ

### సమాచారము ఈయన్ని పోలీస్ సిబ్బంది ఎస్సై అరవింద

**మోమిన్ పెట్ ఆగస్టు 5 ప్రజా జ్యోతి** బావిలో దూకిన భార్య. భార్యను కాపాడబోయి భర్త మృతి, వారిని కాపాడబోయే మరో మహిళ మృతి. మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన. వివరాల కోసం మోమిన్ పేట ఎస్ ఐ , సి ఐ కి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయని ఎస్ఐ సీఐ. విలేకరులు ఫోన్ చేస్తే స్పందించని పోలీసులు. సామాన్య ప్రజలు చేస్తే ఎలా స్పందిస్తారు మోమిన్ పేట్ మండలం , చీమల్ దరి గ్రామం లో విషాదం.బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చి ఓ మహిళ చీమల్ దరి గ్రామం లో ఓ వెంచర్ లో కూలిగా పనిచేస్తున్న మహిళ బావిలో దూకిన సమయంలో ఆమె ను కాపాడడానికి బావిలో దూకిన భర్త మరియు ఒ మహిళ ఇద్దరు బావి లో మునిగి మృతి. ఆత్మహత్య చేసుకోవడానికి బావిలో దూకిన మహిళ పరిస్థితి విషమం.ముగ్గురు కూడా ఒ వెంచర్ లో కూలీలు గా పనిచేస్తున్నారు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందినవారు.నాగర్ కర్నూల్ జిల్లా.మృతి చెందిన వారు బాల మైసయ్య మరియు అలివేలు. వీళ్ళు ఇద్దరు భార్యాభర్తలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గ్రామం.ఆత్మహత్య చేసుకోవడానికి బావిలో దూకిన మహిళ నాగమణి నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండల్. కొండ నాగులపల్లి గ్రామం.మోమిన్ పెట్ మండలం చీమల్ దరి గ్రామంలో పూజిత అనే ఒక పెద్ద వెంచర్ లో కూలీలుగా పని చేస్తున్నారు.

# బిసి సంక్షేమ హాస్టల్లో సమస్యల పరిష్కరించాలి





### ఎమ్మెస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ

**చేవెళ్ల ఆగస్టు 05(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో నిర్వహిస్తున్న మియాపూర్ బిసి సంక్షేమ హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు.

మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిసి సంక్షేమ వసతి గృహాన్ని విద్యార్థుల తల్లిదం డ్రులతో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. హాస్టల్లో విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. అలాగే వంటగదిని హాస్టల్ చుట్టూ ఆవరణను పరిశీలించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తల్లి వెంకటేష్ రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో జోరుగా పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం




**బషీరాబాద్ ఆగస్టు05 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో పిఆర్ టియు సభ్యత నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుంది మంగళవారం రోజు బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి ప్రైమరీ స్కూల్, ప్రాథమిక పాఠశాల నీళ్లపల్లి, ప్రాథమిక పాఠశాల హరిజన్ వాడ మైల్వార్, జడ్.పి.హెచ్.ఎస్ మైల్వార్, జడ్.పి.హెచ్.ఎస్ దామరచెడ్ , జడ్.పి.హెచ్.ఎస్ ఎక్మాయి పలు పాఠశాలల్లో పిఆర్ టియు సభ్యత్వం రసీదులు ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది, బషీరాబాద్ మండల పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మండల పిఆర్టి యు అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు రవికాంత్, ఈశ్వర్ గౌడ్, శ్రీనివాస్, సాజిద బేగం, నరసింహులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వరదొస్తే వరద నీరు చెరువులోకి పారేదెలా !



**కొడంగల్ ఆగస్టు 05 ప్రజా జ్యోతి న్యూస్ :** వర్షాలు పడితే వరదలు పోవాలంటే కాలువలు కావాలని వాటిని పూడ్చివేసి రోడ్డు నిర్మించడంతో నీరు చెరువులోకి వెళ్లడం లేదని మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ అన్నారు, మంగళవారం రైతులు బండి గోపాల్, పాశం వెంకటయ్య, బాలయ్య, శివ, పాశం వెంకటప్ప, రాములు లతో కలిసి కాల్వను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడంగల్ శివరులో ఉన్న కట్టు కాల్వ పైనుంచి బైపాస్ రోడ్డు నిర్మించడంతో ఉడీమేశ్వరం, ఎర్రన్ పల్లి, గ్రామాల చివర నుంచి వచ్చే నీరు చెరువులోకి వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, కాల్వ పూడుకపోవడంతో దాదాపు 600 ఆయకట్టు ఎకరాల రైతులకు నష్టం జరుగుతుందన్నారు, చెరువులు నీరు లేకపోవడంతో ముదిరాజులు చేపలు వదిలేందుకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు, కాలువ పక్కనుండి రోడ్డు వేసేల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



**యాలాల్ ఆగస్టు 5 ప్రజా జ్యోతి** విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిణి శ్వేత డీలర్లను హెచ్చరించారు.
మంగళవారం మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్ డీలర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు రసీదులు తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం గుర్తింపు ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని, విత్తనాల కొనుగోలు రసీదును పంటలు చేతికి వచ్చే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**మహేశ్వరం,ఆగస్టు 05, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ వైబీఆర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్ రెడ్డి





**మహేశ్వరం, ఆగస్టు 05,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ యెలిమేటి అమరేంద్ర రెడ్డి కన్వేన్శన హాల్ లో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష చూపిస్తూ కేసులు నమోదు చేయని

# జిల్లా పోలీస్ యంత్రాంగం

**కేసులు నమోదు చేయాలని వెళ్లిన నాయకులపై జిల్లా ఎస్పీ అవమానకరంగా మాట్లాడారని ఆరోపణ**

**వికారాబాద్ జిల్లా ఎస్పీ పై చర్యలు తీసుకోవాలి ప్రజాసంఘాల నాయకుల నిరసన**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 05(ప్రజా జ్యోతి):** దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని కలిసిన సిపిఎం, కెవిపిఎస్ ప్రజాసంఘాల నాయకులతో జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అవమానకరంగా మాట్లాడినారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ దళితుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని జిల్లా పోలీస్ అధికారి కే. నారాయణ రెడ్డి కి మెమొరాండం ఇవ్వడానికి పోయిన నాయకులపట్ల అవమానకరంగా మాట్లాడినారని తెలిపారు. దళితులపై దాడి జరుగుతున్న కేసులు నమోదు చేయటం లేదని ఎస్పీకి వివరించాలనే వెళితే ఆయన తీరు చాలా బాధ కలిగించిందని అన్నారు.

పెండింగ్ ఎస్సీ ఎస్టీ కేసుల పట్ల దళితుల పట్ల జిల్లా ఎస్పీకి అపారప్రేమ ఉంది అందరికీ కోసం పని చేస్తాం అన్నందుకు సంతోషం. కానీ జరిగిన ఘటనలు పూడూరు మండలంలోని రేగడి మామి డిపల్లి గ్రామానికి చెందిన దళిత రైతుపై అగ్రకుల పెత్తందారులు గొడ్డలితో చేతులు నరికితే ఇప్పటికీ కేసు కట్టలేదు ఎందుకు అని ప్రశ్నించారు. యాలాల మండలంలోని రాస్న గ్రామంలో దళితుల స్మశాన వాటికలో రోడ్ వేసిన అగ్రకుల పెత్తందారులను నేటికీ అరెస్టు చేయలేదు, అదే విధంగా తాండూరు మండలంలోని సెనిగేప్పూర్ గ్రామంలో ఎరుకల మహిళను ఆ కుటుంబ సభ్యులపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన నిందితులను నేటికీ అరెస్టు చేయలేదు అన్నారు. యాలాల మండలం హాజీపూర్ లో దళితుడు భూమి కౌలుకు ఓచేస్తునందుకు స్థానిక ఎస్సై ఆ గ్రామ పెత్తందారులు దాడిచేస్తే అరెస్టులు చెయ్యలేదు అని తెలిపారు. కోడంగల్ మండలం పర్సాపూర్ గ్రామంలో దళితుల భూమిలో నుండి అక్రమంగా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకుండా అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వివరించారు. లిబొమ్మరాస్ పేట్ మండలంలోని రేగడి మైలారం గ్రామంలో దళితుల పై దాడిచేసి భూమి ఆక్రమించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోలేదు అరెస్టు చేయలేదు. దుద్యాల మండల కేంద్రంలో దళితుల భూమి ఆక్రమించి నా పెత్తందారులపై నేటికీ కేసు చేయలేదు అరెస్టు చేయలేదు, తాండూర్ మండలంలోని బెల్కటూరు గ్రామంలో దళిత యువకుడు పెండ్లి చేసుకొని జులూస్ తీస్తుంటే దాడి చేసిన నిందితులను నేటికి అరెస్ట్ చేయలేదు. జిల్లాలో ఇలా దళితులపై ఇన్ని దాడులు జరుగుతున్నా కేసులు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్న అధికారులపై ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా ప్రజాసంఘాల విషయంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తుల పట్ల నమ్మకం ఉంది అన్నారు. పై కేసులు సమస్యల పట్ల కూడా కచ్చితంగా పట్టించుకోని న్యాయం చేయాలని వికారాబాద్ సిపిఎం పార్టీ నాయకత్వం నుండి ప్రజాసంఘాల నుండి జిల్లా ఎస్పీని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, కెవిపిఎస్ నాయకులు రైతు సంఘం డివై ఎఫ్ ఐ నాయకులు సతీష్ లాలయ్య, లక్ష్మయ్య, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల పర్మినెంట్ చేసి కనీస వేతనాల అమలు చేయాలి

**మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్**

**సెప్టెంబర్ 19, 20న జరిగే మహాసభలను జయప్రదం చేయాలి**




**యాచారం, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం మంగళవారం తుర్కయాంజల్ లో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. కిషన్, టి. నర్సింహాల అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు ఇతరులు పాల్గొన్నారు. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 19, 20న తుర్కయాంజల్‌లో జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఏళ్ల తరబడిగానిర్వహించిన పనికి భద్రత లేదని, పర్మినెంట్‌కు నోచుకోవడం లేదని, చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికుల పర్మినెంట్,

కనీస వేతనాల అమలుతో పాటు 2వ పిఆర్‌సిలో మినిమం బేసిక్ రూ.26 వేలుగా నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ రాష్ట్ర 5వ మహాసభల జయప్రదానికి జిల్లాలోని వివిధ మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు మహాసభల నిర్వహణకు పెద్ద ఎత్తున విరాళాలు సేకరించాలని, ఫండ్ ఇవ్వాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో 14 మున్సిపాల్టీలు,

3 కార్పొరేషన్ల నుండి మున్సిపల్ కార్మికులు పాల్గొని మహాసభల

జయప్రదానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని హామీ నిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే.వేణుగోపాల్ రెడ్డి,**



**ధారూర్ ఆగస్ట్ 05(ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండల పరిదిలోని నాగారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పి,శ్రీకాంత్ రెడ్డి.ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే.వేణుగోపాల్ రెడ్డి.మాట్లాడుతూ 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,గత ప్రభుత్వంలో ఇచ్చే రైతుబంధు రెండుసార్లు ఎగ్గొట్టడం జరిగిందని,ఎకరాకు 7500 చొప్పున సంవత్సరానికి పదిహేను వేలు ఇస్తామని మోసం చేసి ఇటీవల ఎలక్షన్ ఉన్నందున ఎకరాకు 6000 చొప్పున మాత్రమే ఇవ్వడం జరిగిందని,మహిళలకు ఇవ్వాల్సిన 2500 హామీ విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కూటీలు,విద్యా భరోసా కార్డు,తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు నగదు,విద్యుత్ వ్యవస్థ కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడం,మిషన్ భగీరథ నీళ్లు కూడా సక్రమంగా సరఫరా లేకపోవడం, గ్రామాలలో పరిపాలన భ్రష్టు పట్టించి చెత్త తీయకపోవడం హరితహారం చేపట్టకపోవడం గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం, సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేయడం అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో పార్టీ నాయకులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రాములు,మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ కోఆప్షన్ ఆఫీస్,మాజీ వైస్ ఎంపీపీ విజయ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు బాలరాజ్ నాయక్,మాజీ సర్పంచ్ భీమ్సేన్ చారి,దశరథ్ నాయక్,నాగారం మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు శ్వేత నరోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,ఈశ్వరయ్య,సీనియర్ నాయకులు,వెంకట్ రెడ్డి అనంతయ్య,దస్తయ్య, కృష్ణయ్య,మల్లేష్,కుమ్మరి శ్రీనివాస్,ఈ వెంకటయ్య గౌడ్, పాండు నాయక్, కుమ్మరపల్లి మాజీ ఉప సర్పంచ్ రాము, ఉల్ఫత్, తాజ్,సాయిలు, ఎరుకల శ్రీనివాస్, అశోక్,రవి, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి జన్మదినసందర్భంగా వృద్ధులకు చేతి కర్రల పంపిణీ చేసిన యూత్ ప్రభంజనం శ్రీనివాస్





**బషీరాబాద్ ఆగస్టు 05 ప్రజాజ్యోతి** తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచేడ్ గ్రామం లోఅర్హులైన వృద్ధులకు మంగళవారం రోజు యూత్ ప్రభంజనం సంస్థ ఆధ్వర్యంలో చేతి కర్రలు పంపిణీ చేసిన యూత్ ప్రభంజనం శ్రీనివాస్ ఈ సందర్భంలోయూత్ ప్రభంజనం కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకామన గ్రామంలో ఎవరైనా ఈ కార్యక్రమానికి అందుబాటులోలేని వారు మాకురలేదు అని బాధపడొద్దు మిగతా వారికి కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు,నా శాయ శక్తులుగా ఇవే కాదు పేదవారు చనిపోతే ఆర్థిక సాయం, పేదవాళ్ల వివాహాలకు బియ్యం, తల్లితండ్రులేని చదువుకునే విద్యార్థులకు బుక్స్, బ్యాగులు ,వృద్ధులకు బట్టలు, నిరుపేద కుటుంబాలకు నావంతు సాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో మరెన్నో గొప్ప సేవా కార్యక్రమా చెయ్యాలని లక్ష్యంతో యువత మంచి మార్గంలో నడవడానికి ప్రయత్నించడానికి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ మాకు నడవడానికి చేతి కర్రలు అందించినందుకు శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమప్ప గ్రామ యువకులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు వసతి కల్పించండి

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**

**బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత**

**చేవెళ్ల ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** జూనియర్ కళాశాల విద్యార్థినీలకు వసతి కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బాలికల సంక్షేమ వసతిగృహం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందులో భాగంగా మంగళవారం చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య కు కళాశాలలో చదువుతున్న బాలికలకు వసతిగృహం కల్పించాలని కోరుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... చేవెళ్లలో చదువుతున్న బాలికలు రోజు మైళ్ళ దూరం ప్రయాణిస్తూ విద్యను కొనసాగిస్తున్నారని, సంక్షేమ హాస్టల్ లేకపోవడంవల్ల భద్రత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన చెందారు. గతంలో అద్దె భవనంలో హాస్టల్ నడిచిన.. ఈ సంవత్సరం పూర్తిగా నిలిచిపోయిందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సొంత భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జైపాల్, మల్లేష్, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# రక్తం చుక్కలతో తడిసిన బీజాపూర్ జాతీయ రహదారి నుజ్జునుజ్జయిన బెలెనో కారు







**గండిపేట్ చౌరస్తా లో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి**

**మొయినాబాద్: ఆగస్టు 5( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో గల జింకల పార్కు ముందుగల రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం పర్సునార్ కారుతో ముందు వెళ్తున్న బెలూన్ల కారును ఢీకొట్టడంతో ఆ కారు వెళ్లి మొయినాబాద్ నుండి వస్తున్న లారీ ముందు పడిపోవడంతో లారీ ఢీకొనడంతో బెలీనా కార్ నుజ్జ నుజ్జ కావడంతో కారులో ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు, పౌర సరపరాల శాఖకి చెందిన లారీ నెంబర్ %ూా 01 ఇ% 0289 కారులో ఉన్న వ్యక్తి నార్సింగ్ మున్సిపాలిటీకి చెందిన వ్యక్తి బాలెనో కారు నంబర్ %ూ 11 జుఖ% 3420 కోలచలం సిద్ధార్థ్, వయస్సు 25,వృత్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగి, కారులో నుండి మృతి చెందిన వ్యక్తిని మొయినాబాద్ పోలీసులు బయటకు తీసిఅంబులెన్స్ సహాయంతో చేవెళ్ల హాస్పటల్ కి తరలించారు, మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

